క్లుప్తంగా

నేటినుంచి బాలఅన్నమ్మ పేరంటాలు జాతర

సంతకవిటి: మండలంలోని సురవరం గ్రామంలో బాలఅన్నమ్మ పేరంటాలు జాతర శనివారం నుంచి నిర్వహించనున్నారు. గత 45 ఏళ్లుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఈ జాతర మహోత్సవాలకు జిల్లా ప్రజలతో పాటు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయవాడ, రాయగడ ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివస్తారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో తొలిరోజు సాధారణ దర్శనాలు, మొక్కుల చెల్లింపులు ఉంటాయి. ఆ తర్వాతి రోజు విశేష పూజలు చేపడతారు. ఆఖరి రోజు జాతర ముగింపు కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఉత్సవం జరిగిన మూడు రోజులూ భక్తులకు అన్నదానం చేయనున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

సంతకవిటి: మండలంలోని పానుగుటివలస గ్రామ సమీపంలోని ఓ తోటలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశామని ఏఎస్ఐ ఎం.వాసుదేవరావు శుక్రవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.25,210 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

వినతిపత్రం అందజేత



తహసీల్దార్ రత్నకుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న తెలగ కులస్తులు

తెర్లాం: తెలగ కులస్తులను బీసీల జాబితాల్లో చేర్పించాలని కోరుతూ ఆ సంఘ నాయకులు తహసీల్దార్ బి.రత్నకుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా తెలగ సంఘం పిలుపుమేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం దగ్గరకు తెలగ కులస్తులు చేరుకుని, గతంలో తెలగ కులానికి రిజర్వేషన్ సౌకర్యం ఉండేదని, కొన్నేళ్ల క్రితం ఆ రిజర్వేషన్‌ను రద్దు చేశారని, దీంతో తెలగ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనకబడి పోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్ వర్తించేలా బీసీల జాబితాలో చేర్పించాలని కోరారు.

చిత్తారపురంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'



సంతకవిటి: నేత్రవైద్య తనిఖీలు చేస్తున్న వైద్యుడు

సంతకవిటి: మండలంలోని చిత్తారపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యులు ఆరోగ్య తనిఖీలు చేయించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

బాడంగి: మండలంలోని పిన్నవలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైద్యశిబిరానికి హాజరైన రోగులకు వైద్యారోగ్య సిబ్బంది ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

మద్యంసీసాల స్వాధీనం

రేగిడి: మండలంలోని కొర్లవలస గ్రామంలో అక్రమంగా విక్రయిస్తున్న 30 మద్యంసీసాలను శుక్రవారం పట్టుకుని, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఇ.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి, ఓ వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు.

సంతకవిటి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 22 మద్యంసీసాలను శుక్రవారం స్వాధీనం చేసుకున్నామని ఏఎస్ఐ వాసుదేవరావు తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినా, తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

బాడంగి: మండలంలోని పిన్నవలస గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై జెడ్పీటీసీ పెద్దింటి రామారావు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ భోగి గౌరి, వైస్ ఎంపీపీ రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.



తెర్లాం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ



తెర్లాం: మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు టి.సత్యంనాయుడు తదితరులు



రామభద్రపురంలోని ఎగువ హరిజన వీధిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, తదితరులు



రామభద్రపురం: తారాపురంలో జోహార్ అంబేడ్కర్ అని నినాదాలు చేస్తున్న గ్రామస్తులు



బాడంగి: పిన్నవలసలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ గౌరి, జెడ్పీటీసీ రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనాయుడు

అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక అంబేడ్కర్

ప్రపంచ మేధావి, సమసమాజ స్ఫూర్తి, రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహావిగ్రహావిష్కరణ మహోత్సవం విజయవాడ స్వరాజ్ మైదానంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు రాజకీయ నాయకులు, అధికారులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. అంబేడ్కర్ దళిత ఉద్యమ నాయకుడు మాత్రమే కాదని, విదేశాల్లో ఎకనామిక్స్‌లో డాక్టరేట్ సాధించిన తొలి భారతీయుడని, 64 భాషల్లో నిష్ణాతుడని, వెనకబడిన వర్గాల నుంచి తొలి న్యాయవాది అని ప్రశంసించారు. అంతటి మహానుభావుడి సేవలు గుర్తిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 206 అడుగుల సామాజిక న్యాయ మహాశిల్పాన్ని ఏర్పాటు చేయడం యావత్తు భారతావని గర్వించదగ్గ విషయమన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక అయిన అంబేడ్కర్ బాటలో మనమంతా నడిచి, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



సంతకవిటి: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు తదితరులు



బొబ్బిలి: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్ మురళి



బొబ్బిలి: రంగరాయపురంలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేత వేణుగోపాలనాయుడు, ఎంపీపీ లక్ష్మి, జెడ్పీటీసీ శాంతకుమారి



రాజాం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, వైఎస్సార్ సీపీ నేతలు



రాజాం: అంతకాపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సర్పంచ్ చిన్నం నాయుడు తదితరులు



రాజాం: మల్లయ్యపేటలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



రాజాం సిటీ: గురవాంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న ఎంపీడీవో శంకరరావు



రామభద్రపురం: కొట్టక్కిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సరస్వతి, తదితరులు



రాజాం సిటీ: ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రేగిడి: ఎమ్మార్సీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



బొబ్బిలి పట్టణంలోని 30వ వార్డులో జరిగిన కార్యక్రమంలో నాయకులు, మహిళలు



బొబ్బిలి: గొల్లపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణారావు



రేగిడి: అంబాడలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ అప్పలనరసమ్మ

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బొబ్బిలి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శంబంగి వేణుగోపాలనాయుడు అన్నారు. విజయవాడలోని స్వరాజ్ మైదానంలో అంబేడ్కర్ మహావిగ్రహావిష్కరణ పురస్కరించుకుని, స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడిన వారు ఇన్నేళ్ల స్వతంత్ర భారతావనిలో అంబేడ్కర్ భారీ విగ్రహ నిర్మాణ ఆలోచన, అంకురార్పణ, ఆవిష్కరణ ఇప్పుడు జరగడంతో సామాజిక న్యాయం సిద్ధించినట్లయిందన్నారు. రూ.404 కోట్ల వ్యయంతో 18.8 ఎకరాల్లో 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి, బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అని నిరూపించుకుందన్నారు. దళితులకు న్యాయం చేయడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ ముందున్నారన్నారు. ఇప్పుడు అక్కడ ఏర్పాటైన అంబేడ్కర్ స్మృతివనం దళితుల ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.లక్ష్మీవేణుగోపాలనాయుడు, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సీహెచ్ రమేష్‌నాయుడు, యు.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

50,034 మందికి వైఎస్సార్ ఆసరా లబ్ధి

రాజాం: నియోజకవర్గంలోని 5,168 మహిళా సంఘాల్లోని 50,034 మంది వైఎస్సార్ ఆసరా పథకం నాలుగో విడత లబ్ధికి అర్హత సాధించారని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీ ఎ.చిరంజీవి తెలిపారు. శుక్రవారం మండలంలోని బొద్దాం, గార్రాజుచీపురుపల్లి, నందబలగ, పొగిరి తదితర గ్రామాల్లో పర్యటించిన ఆయన మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి, పథకం లబ్ధిని లబ్ధిదారులకు వివరించాలని సూచించారు. రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లోని లబ్ధిదారులకు నాలుగో విడత కింద రూ.35.03 కోట్ల నగదు ఈ పథకం ద్వారా నేరుగా అందనుందని పేర్కొన్నారు.

రేగిడి: మండలంలోని అంబాడ, వెంకటాపురం, కాగితాపల్లి, ఉనుకూరు తదితర గ్రామాల్లో వైఎస్సార్ ఆసరా పథకం నాలుగో విడత నగదు పంపిణీపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఎంపీపీ దార అప్పలనరసమ్మ, వైఎస్సార్ క్రాంతి పథం సీసీలు, సీఏలు, వీవోఏలంతా ఇంటింటికీ వెళ్లి, త్వరలో అందనున్న పథకం లబ్ధిని వివరించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



రేగిడి: ఏవీపురంలో హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ అందివ్వడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా పేరిట ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ఉల్లాసంగా ఉత్సాహంగా జరుగుతున్నాయి. బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో శుక్రవారం జరిగిన పోటీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని, యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. క్రీడలతోనే శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆటలో గెలుపోటములు సహజమని, ఓటమికి కుంగిపోకుండా విజయమే లక్ష్యంగా పయనించాలన్నారు.



బాడంగి: కబడ్డీ ఫైనల్స్‌లో విజయం సాధించిన పాల్తేరు జట్టుతో గూడెపువలస జట్టు

– సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్తంగా...

అభివృద్ధి ప్రణాళికల తయారీపై శిక్షణ

రేగిడి: గ్రామపంచాయతీల అభివృద్ధిలో పంచాయ తీ కార్యదర్శులు కీలకంగా వ్యవహరించాలని వైస్ ఎంపీపీ వావిలపల్లి జగన్మోహనరావు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు జీపీడీపీ(గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక), బీపీడీపీ (బ్లాక్ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల)ల తయారీపై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీలే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, పంచాయతీలకు ప్రభుత్వం ఇస్తున్న నిధులతో ఆదాయ వనరులు వచ్చే కార్యక్రమాలను రూపొందించి, గ్రామాలను అభివృద్ధి బాటలో నడపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి.శ్యామలాకుమారి, ఈవోపీఆర్‌డీ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజాం: మండలంలోని జీపీడీపీ(గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక), బీపీడీపీ(బ్లాక్ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక)ల ప్లానింగ్, నిర్వహణ, నిధుల ఖర్చు, తీర్మానాలు, ఫలితాలపై ఇస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది.

చురుగ్గా కులగణన



రాజాం సిటీ: రాజయ్యపేటలో కుల గణన సర్వేను పరిశీలిస్తున్న ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు

రాజాం సిటీ/రేగిడి/బొబ్బిలి/రామభద్రపురం / తెర్లాం: మండలాల్లోని అన్ని గ్రామాల్లో కుల గణన సర్వే చాలా చురుగ్గా జరుగుతోంది. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి, సర్వేలో పేర్కొన్న అంశాల వారీగా కుల గణన చేపడుతున్నారు. సర్వేను పరిశీలిస్తున్న అధికారులు సక్రమంగా సర్వే చేయాలని, సేకరించిన సమాచారం ఆధారంగా నివేదిక సమర్పించాలని సూచిస్తున్నారు. ఈ నెల 28వ తేదీ వరకు ఈ సర్వే జరుగుతుందని, సర్వే సమయంలో ఇంటి వద్ద లేని వారికి ఫిబ్రవరి 2వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నామన్నారు.

22న ఓటర్ల తుది జాబితా

బాడంగి: భూముల రీసర్వేతో రైతులకు మేలు జరిగిందని, ఎన్నో ఏళ్లుగా వారి మధ్య నెలకొన్న భూ తగాదాలు పరిష్కారమవుతున్నాయని తహసీల్దార్ అజురఫీజాన్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌వోలతో శుక్రవారం సమావేశమైన ఆయన జాయింట్ ఎల్‌పీఎంలను విడదీసేందుకు వచ్చిన మ్యుటేషన్లపై రీవెరిఫికేషన్ జరిపి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 22న ఓటర్ల తుది జాబితా విడుదల కానుందని, వాటిలో ఏవైనా పొరపాట్లు ఉంటే ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు.

పశువులకు 'గాలికుంటు' నివారణ టీకాలు

తెర్లాం: మండలంలోని తెర్లాం, చిన్నయ్యపేట, తమ్మయ్యవలస గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. తమ్మయ్యవలసలో జరిగిన వ్యాక్సినేషన్‌ను తెర్లాం పశువైద్య కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ) నాగరాజు పరిశీలించి, మాట్లాడారు. ఈ సీజన్‌లో పశువులకు ఎక్కువగా గాలికుంటు వ్యాధి సోకే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో వ్యాధి సోకకుండా ముందస్తు నివారణగా టీకాలు వేయించాలని రైతులకు తెలిపారు.

మద్యం విక్రేత అరెస్ట్

బొబ్బిలి: పట్టణ పరిధిలోని మల్లంపేటలో మద్యం విక్రయిస్తున్న కాశమ్మ అనే మహిళను అరెస్ట్ చేశామని సీఐ ఎం.నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. మద్యం విక్రయాలపై అందిన ముందస్తు సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా మద్యం విక్రయిస్తున్న ఆమెను పట్టుకుని, ఆమె వద్ద నుంచి 25 మద్యంసీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

చికెన్ వ్యర్థాలను ఆరుబయట వేయొద్దు

రాజాం సిటీ: చికెన్ వ్యర్థాలు ఆరుబయట పారవేయొద్దని మున్సిపల్ కమిషనర్ ఎంపీ నాగరాజు సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సచివాలయ శానిటేషన్ సిబ్బంది, చికెన్ దుకాణాల యజమానులతో శుక్రవారం సమావేశమైన ఆయన బయట పారవేస్తున్న చికెన్ వ్యర్థాల ద్వారా కలిగే అనర్థాలను వివరించారు. ఎక్కడపడితే అక్కడ చికెన్ వ్యర్థాలు పడవేయకుండా, వాటిని థర్డ్ పార్టీకి అప్పగించి, మున్సిపాలిటీకి ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.